

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 08-07- 2025 | 4 పేజీలు



# పేదల కోసం బతికిన ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా

:మంత్రి కందుల దుర్గేష్

వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు

పురస్కరించుకొని మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా

కాకరపర్రులో కీ. శే.వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ

తండ్రిలాగే తనయుడు వంగవీటి రాధ రాష్ట్రస్థాయి నాయకుడుగా

ఎదగాలన్నదే తన ఆకాంక్షని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహన

రంగా లక్ష్యమని తెలిపిన మంత్రి దుర్గేష్







**నిడదవోలు / కాకరపర్రు జూలై 7 మనం న్యూస్** : అందరివాడిగా పేరొందిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా మాదిరిగా వంగవీటి రాధ కూడా రాష్ట్రస్థాయి ప్రజా నాయకుడిగా ఎదగాలని ఆశిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అమరుడై 35 గడిచినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు పురస్కరించుకొని సోమవారం నిడదవోలు నియోజకవర్గం కాకరపర్రు లో వంగవీటి రాధా తోపాటు మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రంగా సేవలను గుర్తు చేశారు. ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే వంగవీటి మోహన రంగా లక్ష్యమన్నారు.వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహనరంగా ఏనాడూ పేద ప్రజలను కులాల రూపంలో చూడలేదని అన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తిగా కీర్తి గాంచారన్నారు. పేదలకు అండగా నిలబడి న్యాయం చేసిన నాయకుడు కాబట్టే నేటికీ గ్రామాల్లో పట్టణాల్లో ఆయన విగ్రహాలు దర్శనమిస్తున్నాయని అభివర్ణించారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల కోసం బతికిన మహోన్నత నాయకుడు, పేద ప్రజల కంట కన్నీరు రాకుండా చూసిన నాయకుడు వంగవీటి మోహన రంగా అన్నారు.అదే తమకు రాజకీయాల్లో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆయన స్ఫూర్తితో కుల మతాలకతీతంగా అన్ని కులాల్లోని పేదలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పెద్దోడిని కొట్టి పేదోడికి పంచిన అభినవ రాబిన్ హుడ్ వంగవీటి మోహన రంగా అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పార్టీలకతీతంగా వ్యక్తిగత ఇమేజ్ తో గెలిచిన నాయకుడు అని వివరించారు. పేదవాడి కంట కన్నీరు తుడవటం మీద లక్ష్యంగా పార్టీని స్థాపించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు సైతం వంగవీటి మోహనరంగా ఆలోచనలకు దగ్గరగా ఉంటాయన్నారు. పేద ప్రజల కోసం పరితపించిన ఆయన విధానాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని, తండ్రికి తగ్గ తనయుడుగా పేరొందుతూ యువత కోరుకున్న విధంగా నాయకత్వాన్ని అందిస్తున్న యువనేత వంగవీటి రాధా అని అన్నారు. పదవి అక్కర్లేదు తండ్రిలా ప్రజాసేవ చేయడమే తనకు ముఖ్యమని రాధా వ్యవహరిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శం అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ స్పీచ్ తో వంగవీటి అభిమానుల్లో ఉత్తేజం ఉరకలెత్తింది. ఒక సందర్భంలో రావడం మాత్రం లేట్ అవ్వచ్చు కానీ రావడం పక్కా అన్న మాటకు అభిమానం ఉప్పొంగింది.

# ఎన్నికల హామీలపై బాబు పవన్ లను నిలదీయాలి

శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స





**గొల్లప్రోలుజూలై7మనం న్యూస్** : ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచినా అమలు చేయకపోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను ప్రజలు నిలదీయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. గొల్లప్రోలు లోని సత్య కృష్ణ ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించిన పిఠాపురం నియోజకవర్గ వైసిపి సర్వ సభ్య సమావేశానికి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ వంగా గీతా విశ్వనాధ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా బొత్స సత్యనారాయణ విచ్చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో చంద్రబాబు, పవన్ లు సంతకాలు చేసి ప్రజలకు బాండ్లు పంపిణీ చేశారని ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంతవరకు సూపర్ సిక్స్ లోని హామీలను అమలు చేయలేదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయించే బాధ్యత తనదేనని పవన్ కళ్యాణ్ ప్రకటించినా నోరు మెదపడం లేదని విమర్శించారు. అధికార పార్టీ హామీల పేరుతో చేసిన మోసాలను ప్రజలకు వివరించవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా తమకు ఉందన్నారు. త్వరలోనే పట్టణాలు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి చంద్రబాబు హామీల మోసాన్ని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పేరిట ప్రతి ఏడాది రైతులకు 20వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకు ఇవ్వకుండా మోసం చేశారని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటలలో సొమ్ములు జమ చేస్తామని ప్రకటించి రెండు నెలలు గడుస్తున్నా సొమ్ములు చెల్లించలేదన్నారు. నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించి అమలు చేయకుండా మహిళలను మోసం చేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. గిట్టుబాటు ధర లేక మామిడి, మిర్చి,పొగాకు రైతులు రోడ్డు ఎక్కారన్నారు. వైసిపి నాయకులు,కార్యకర్తలు చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. మాజీ మంత్రి కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షుడు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని కూటమి నాయకులు ప్రచారం చేసుకుంటున్నారని వాస్తవానికి గంజాయిని గ్రామీణ ప్రాంతాలకు సైతం అందుబాటులోకి తీసుకువచ్చి నాయకులు వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. చిన్నారులను సైతం మత్తుకు బానిసలుగా తయారు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలలో నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చి నాణ్యమైన గంజాయిని సైతం అందుబాటులోకి తీసుకువచ్చి అమలు చేశారని సూపర్ సిక్స్ హామీలను మాత్రం గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జి గీతా విశ్వనాథ మాట్లాడుతూ ఇతర పార్టీల నుండి ఎంత ఒత్తిడి వచ్చినా ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ మారకుండా వైసీపీలోనే కొనసాగడం అభినందనీయమన్నారు. అంతకుముందు మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టో లోని హామీలను, మోసాలను వివరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు, నాయకులు యనమల కృష్ణుడు, రావూరి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబి, గొల్లప్రోలు ఎంపీపీ అరిగెల అచ్చియ్యమ్మ రామయ్య దొర, జడ్పిటిసి ఉలవకాయల లోవరాజు, గొల్లప్రోలు నగర పంచాయతీ పిఠాపురం మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యావతి, యు కొత్తపల్లి ఎంపీపీ కారే సుధా శ్రీనివాస్, నాయకులు మొగలి అయ్యారావు, జ్యోతుల బీముడు, మొగలి సాంబశివ, రావు చిన్నారావు, ఆనాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలలో కారణజన్ముడు మందకృష్ణ మాదిగ

-జిల్లా ఇన్చార్జ్ బయ్యావరపు



**తాళ్లపూడి, 7 జూలై (మనం న్యూస్) :** తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామం లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం సెంటర్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎం.ఆర్.పి.ఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవసంధర్భంగా మందకృష్ణ న్న 60వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ మరియు విశిష్ట అతిధి గ్రామ ప్రథమ పౌరురాలు రాపాక రాజేశ్వరి విచ్చేసారు. ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మార్పీఎస్ దండోరా జెండాను ఆవిష్కరించడం జరిగింది. జిల్లా ఇన్చార్జి బయ్యావరపు రాజే శ్వరరావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం గురించి కృష్ణ మాదిగ పోరాట పటిమను వివరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994 జూలై 7 ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామంలో స్థాపించడం జరిగిందని 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమంలో కేవలం ఎస్సీ వర్గీకరణ కోసం మాత్రమే కాకుండా ఈ సమాజంలో అనేక సామాజిక అసమానతలు గురించి పోరాటం చేశారని ఈ సంవత్సరం 2025 మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలవడం, ఈ ఉద్యమంలో మాదిగలకు మాత్రమే కాకుండా సమాజంలో ఉన్న తాడిత పీడిత అణగారిన వెనకబడిన వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ప్రజా వ్యవహారాల విభాగంలో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ గౌరవ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా కృష్ణ మాదిగ తీసుకోవడం జరిగిందని ఇది కేవలం కృష్ణమాదిగ కాకుండా యావత్ మాదిగ జాతికి దక్కిన అరుదైన గౌరవం అని భవిష్యత్తు ఉద్యమ ప్రయాణంలో ఈ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండదండల అందించిన ఈ సమాజం కోసం మేలు చేయాలన్న తపనతో వందలాది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సామాజిక ఆర్థిక మరియు లింగ వివక్షత పలు అంశాలపై పోరాటం చేయబోతున్నట్లు తెలిపారు కృష్ణన్న ఫోటోతో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసారు. ఇంచార్జ్ రాజేశ్వర్రావు, అమరుల కుటుంబం తరుపున సిర్రా రాజేంద్రను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ డానియల్ మాదిగ మండల అధ్యక్షులు బాబీ మాదిగ, ములపర్తి వీర్రాజు, గెడ్డం జగజ్జివన్, గోపి మాదిగ జాతి పెద్దలు రాగోలపల్లి యూత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం-జొన్నాడ హైవే అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎంపీ హరీష్ బాలయోగి

-జొన్నాడ హైవే గుత్తేదారు సంస్థపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎంపీ.

-పనుల పురోగతిపై కేంద్ర మంత్రి నితిన్ గట్కరీతో మాట్లాడుతా

- ఎంపీ హరీష్ బాలయోగి.



రావులపాలెం జూలై 07 మనం న్యూస్. రాజమహేంద్రవరం-జొన్నాడ హైవే పనులపై సంబంధిత హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్, జొన్నాడ ఫ్లై ఓవర్ గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో అమలాపురంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ గంటి హరీష్ బాలయోగి సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని మోరంపూడి ఫ్లై ఓవర్ ను అసంపూర్తిగా వదిలేశారని, జొన్నాడ ఫ్లై ఓవర్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని గుత్తేదారు సంస్థపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే రాజమహేంద్రవరం ప్రాజెక్ట్ డైరెక్టర్ కు హరీష్ చెప్పారు. ఈ నెలాఖరుకి ఫ్లై ఓవర్ గట్టర్లు పూర్తి చేస్తామని గుత్తేదారు సంస్థ ప్రతినిధి తెలిపారు. అలాగే జొన్నాడ ఫ్లై ఓవర్ డిసెంబర్ నెలాఖరుకి పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఈ వారంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరితో సమావేశం అవుతానని సదరు గుత్తేదారు సంస్థ చేస్తున్న మోరంపూడి, తణుకు, ఉండ్రాజవరం, జొన్నాడ తదితర ఫ్లై ఓవర్ ల నిర్మాణ పనుల జాప్యంపై చర్చిస్తానని చెప్పారు.

ప్రస్తుత హైవే పనులపై దృష్టి.


ప్రస్తుతం నేషనల్ హైవే పై జరుగుతున్న పనులపై ఎంపీ దృష్టి సారించి పనుల పురోగతిని హైవే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మడికి సెంటర్, చెముడులంక జంక్షన్ లో సర్వీస్ రోడ్డు నిర్మాణం అగ్రిమెంట్ దశలో ఉందని, చొప్పెల్ల జంక్షన్ వద్ద అభివృద్ధి పూర్తి చేసినట్లు తెలిపారు. చొప్పెల్ల లాకుల జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు అగ్రిమెంట్ దశలో ఉందని, మూలస్థానం వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు పూర్తి చేసినట్లు చెప్పారు. జొన్నాడ ఆంజనేయ స్వామి గుడి వద్ద సోలార్ లైట్ల నిర్మాణానికి టెండరు దశలో ఉన్నాయని చెప్పారు. జొన్నాడ ర్యాంపు జంక్షన్ ను అభివృద్ధి చేశామని, రావులపాలెం ప్రభుత్వ కాలేజీ వద్ద సర్వీస్ రోడ్డు అగ్రిమెంట్ దశలో ఉందని, రావులపాలెం సెంటర్ లో సర్వీస్ రోడ్డు హైవే లైట్ లు నిర్మించామని తెలిపారు. అలాగే మల్లాయిదొడ్డి సెంటర్ లో సోలార్ లైట్ ల నిర్మాణానికి

# ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 10 నుండి ఆమరణ నిరాహార దీక్ష

**- హిందూ దేవాలయాలను, ఆస్తులను, గోవులను పరిరక్షించాలి**

**- పూర్ణకుంభంలో ఎద్దు, ఆవుల చిత్రాలతో అధికారిక ముద్ర రూపొందించాలి**

**- మాతృ రూపిణి సేవా సంస్థ వ్యవస్థాపకులు అజ్జరపు హరిబాబు**



రాజమహేంద్రవరం, జూలై 07 మనం న్యూస్ : రాష్ట్రంలో గోవధను నిషేధించాలని, హిందూ దేవాలయాల సంస్కృతిని, ఆస్తులను పరిరక్షించాలని మాతృ రూపిణి సేవా సంస్థ వ్యవస్థాపకులు అజ్జరపు హరిబాబు విజ్ఞప్తి చేశారు. స్థానిక సీతంపేటలోని ఆయన స్వగృహంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోవధను నిషేధించడంలో ఉదాసీనత వహిస్తున్నాయన్నారు. ఎన్ని ఉద్యమాలు చేసిన, విజ్ఞప్తులు అందించిన స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. గోవధ నిషేధం, హిందూ దేవాలయాల పరిరక్షణ కోరుతూ తాను ఫిబ్రవరి 4వ తేదీన నుంచి నాలుగు నెలలపాటు జూన్ 30 తేదీ వరకు రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి నెలలో ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయాలకు వినతి పత్రాలు అందజేసినట్లుగా తెలిపారు. ఆయా కార్యాలయాల నుంచి, ప్రభుత్వ పెద్దల నుంచి అధికారిక స్పందన రాలేదన్నారు. దాంతో ఈనెల 10వ తేదీన నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. హిందూ సనాతన ధర్మానికి ప్రతీకైన గోవును రక్షించుకోవాల్సిన బాధ్యత హిందువులపై ఉందన్నారు. గోవులను చిత్రహింసలకు గురిచేసి, వాహనాల్లో కుక్కి కబేళాలకు తరలించడం వంటి దారుణమైన పరిస్థితులు నెల కొంటున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గోవును అధికారిక చిహ్నంగా గుర్తించాలని, పూర్ణకుంభంలో ఎద్దు, ఆవుల చిత్రాలతో అధికారిక ముద్ర రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. గో అక్రమ రవాణాను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖలు అలసత్వం వహించడం సనాతన హిందూ ధర్మానికి నష్టం కలుగుతుందన్నారు. గో ప్రేమికులు, సనాతన ధర్మ పరిరక్షకులు తన దీక్షకు మద్దతుగా నిలుస్తారన్నారు. హిందూ దేవాలయాల సంస్కృతిని దెబ్బతీసే విధంగా అన్య మతస్తులకు ఉద్యోగం అవకాశాలు కల్పిస్తున్నారని, వారిని తక్షణం ఇతర శాఖలకు బదిలీ చేసి, సనాతన ధర్మాన్ని ఆచరించే ఉద్యోగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల ఆస్తులను పరిరక్షించాలని, ఆలయాల ఆదాయాలను ప్రభుత్వం పర్యవేక్షణ చేయాలని, ఆలయాల్లోని పూజారులు, సిబ్బంది జీవనోపాధికి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ప్రభుత్వాలు మారినా హిందూ దేవాలయాల ఆస్తులు ఆక్రమణకు గురి కావడం, ఉద్యోగులపై, పూజారులపై భౌతిక దాడులకు, దౌర్జన్యాలకు దిగడం పరిపాటిగా మారడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాల్లో పనిచేసే పూజరుల రక్షణ కోసం ప్రత్యేకంగా చట్టాలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శ్రీపాద సుబ్రహ్మణ్యం, దూర్వాసుల సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, ఎం.సుబ్బారావు, దేశరెడ్డి బలరామనాయుడు, చంద్రగిరి కృష్ణ శాస్త్రి, వెంకట్, ఋషి తదితరులు పాల్గొన్నారు.

# మినీ ట్రక్ ఏస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్



**రాజమహేంద్రవరం, జూలై 07, మనం న్యూస్ :** భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు అయిన టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికిందని టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ తెలిపారు. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ మరియు ఉన్నతమైన విలువను అందిస్తుందన్నారు. కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం (సిఎన్ జీ ప్లస్ పెట్రోల్) మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుందన్నారు. ఇది వినియోగ దారులకు వారి వ్యాపార అవసరాలకు అనువైన ఉత్పాదనను ఎంచుకునే సౌలభ్యాన్ని అందిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్‌పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్‌లైన్ అమ్మ కాల ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లీట్ వెర్స్‌లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్‌ను బుక్ చేసుకోవచ్చు అన్నారు. టాటా ఏస్ ప్రో యాజమాన్యాన్ని సౌకర్యవంతంగా చేయడానికి, టాటా మోటార్స్ ప్రముఖ బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలతో కలిసి పనిచేసి, త్వరిత రుణ ఆమోదాలు, సౌకర్యవంతమైన ఈఎంఐ ఎంపికలు, మెరుగైన నిధుల మద్దతుతో సహా విభిన్న కస్టమర్ అవసరాలకు అనుగుణం గా తిరుగులేని ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందిస్తోందని చెప్పారు. 'టాటా ఏస్ ప్రారంభం భారతదేశంలో కార్గో మొబిలిటీని విప్లవాత్మకంగా మార్చిందని, పురోగతి అవకాశాల చిహ్నంగా ఇది గత రెండు దశాబ్దాలుగా25 లక్షలకు పైగా వ్యవస్థాపకులను విజయవంతంగా శక్తివంతం చేసింది. కొత్త తరం కలలు కనేవారి కోసం సరికొత్త టాటా ఏస్ ప్రోతో మేం ఈ వారస త్వాన్ని నిర్మిస్తున్నాం అని తెలిపారు. సుస్థిరత్వం, భద్రత, లాభదాయకత కోసం రూపొందించబడిన ఏస్ ప్రో, వారి భవిష్యత్తును చూసుకోవడానికి సిద్ధంగా ఉన్న ఔత్సాహిక వ్యవస్థాపకుల ఆశయాలను నెరవేర్చడానికి ఎక్కువ సంపాదన సామర్థ్యాన్ని అందిస్తుంది" అని టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ ఎస్‌సివీపీయూ విభాగ హెడ్ పినాకి హల్దార్ అన్నారు.

## ఈ నెల 10 వరకు వీధి విక్రయదారుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



మనం న్యూస్: నగరపాలక సంస్థ పరిధిలో వీధి విక్రయదారుల నూతన గుర్తింపు కార్డుల దరఖాస్తులు స్వీకరణకు ఈనెల 10 వ తేదీతో గడువు ముగుస్తుందని జిల్లా కలెక్టర్, కమిషనర్(ఎఫ్ఏసి) పి.ప్రశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. వీధి వ్యాపారుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత నెల రోజులుగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుండగా.. వీరందరికీ త్వరలోనే ఐడీ కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఆర్ఎంసి నూతనంగా ఇచ్చే కార్డులే ప్రామాణికమని.. కనుక నగరంలోని ప్రతి వీధి వ్యాపారి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని మెప్మా విభాగంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేదా మీమీ ప్రాంత పొదుపు సంఘాల ఆర్పీలను కానీ, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలను సంప్రదించవలసిందిగా సూచించారు. ఇందుకోసం వ్యక్తిగత ఫోటో (వ్యాపారం చేయుచున్న వ్యక్తి పాస్ పోర్ట్ ఫోటో), డిక్లరేషన్ పత్రం, నివాసపత్ర ఆధారం, గతంలో స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు నకలు, నగరపాలక సంస్థ జారీ చేసిన గుర్తింపు కార్డు నకలు, ఆధార్ కార్డు, అర్జీదారుని ఫోన్ నెంబర్, బ్యాంకు అకౌంట్ నకలు తదితర గుర్తింపు పత్రాలతో అర్జీలను సమర్పించవలసి ఉంటుందన్నారు. అర్జీల స్క్రూటిని అనంతరం శాశ్వత గుర్తింపు కార్డులను వీలైనంత త్వరలో మంజూరు చేస్తామని, వీటి ఆధారంగా జోన్ల కేటాయింపు చేపడతామన్నారు. కనుక ప్రతి ఒక్క తోపుడు బండి వ్యాపారి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. ఏమైనా సందేహాలు ఉన్నచో 7901610072 నెంబర్ కు కాల్ చేయవలసిందిగా తెలియజేశారు.

## రామవరం-రాజుపాలెం రహదారి

**అడుగుకో గొయ్యి-గజానికో గుంత.**

**నాడు,నేడు నత్తనడకలే.**

**పాటంశెట్టి సూర్యచంద్ర.**



**జగ్గం పేట.జూలై 7, :మనం న్యూస్ :** జగ్గంపేటనియోజకవర్గం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మారుమూలనున్న రహదారులు సైతం అభివృద్ధి చేయడం అభినందనీయమని,రామవరం నుండి రాజుపాలెం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కూడా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చేపట్టాలని పాటంశెట్టి సూర్యచంద్ర పాలకులను,అధికారులను కోరారు.రామవరం నుండి రాజుపాలెం వరకు 15 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి 2022వ సంవత్సరంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టినా రోడ్డు నిర్మాణం నత్త నడకన సాగిందని 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదని,కూటమి ప్రభుత్వం ద్వారా ఈ రహదారికి మోక్షం లభిస్తుందని గత సంవత్సర కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్నా నేటి వరకు రహదారి నిర్మాణ పనులు మొదలు పెట్టలేదని సూర్యచంద్ర ఆరోపించారు.రెండు సంవత్సరాల క్రితం రహదారి పనులు తొందరగా చేయాలని అడుగుకోగొయ్యి, గజానికో గుంత కార్యక్రమం ద్వారా నాటి ప్రభుత్వం మీద అనేక నిరసన కార్యక్రమాలు చేశామని నేటి కూటమి ప్రభుత్వం ఈ రహదారిని తొందరలో నిర్మించకపోతే సంబంధిత గ్రామ ప్రజలతో నిరసనలు,ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాన్ని మేల్కొల్పుతామని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వానికి ముందస్తుగా తెలియజేశారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట:జులై 7: మనం న్యూస్ :**.జగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఆర్థిక సహాయం అందించిన ఈ వారం దాత గండేపల్లి మండలం కే. గోపాలపురం గ్రామానికి ,జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అవసరాల బాలసుబ్రహ్మణ్యం గారి మనవడు శ్రీకర్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నా క్యాంటీన్ ఏర్పాటు అవ్వడంతో పాటు జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని ఆ పనులు పూర్తయ్య వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, అవసరాల సుబ్రహ్మణ్యం, బద్ది సురేష్, యల్లమిల్లి దేగల సత్తిబాబు, పీలా మహేష్, చాగంటి కృష్ణమోహన్, పాతాళ తాతాజీ, పాతాళ గన్ని రాజు, సలాది రామకృష్ణ, కరణం వీరబ్బు లు, కర్రీ శ్రీనివాస్, కర్రీ శివ, సలాది కనకరాజు, గొల్లవిల్లి కొండయ్య, జనపరెడ్డి మహాలక్ష్మి, కొవులూరి చంద్రావు, గునుకుల నాగార్జున, తూరుబెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తున్న షాడో సభ్యులును ఖండించిన టిడిపి నాయకులు

**జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశం**





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 7(మనం న్యూస్) :** చింతలపూడి నియోజకవర్గం శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ పై దురుద్దేశ పూర్వకంగా కొన్ని మీడియా చానెల్స్ లో సామాజిక మాధ్యమాల్లో చేయిస్తున్న తప్పుడు కథనాల వార్తలను జంగారెడ్డిగూడెం టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కలిసి మీడియా సమావేశం ద్వారా ఖండిచారు నాయకులు పెనుమర్తి రామ్ కుమార్ బొబ్బర రాజ్ పాల్ చెరుకూరి శ్రీధర్ పగడం సౌభాగ్యవతి కౌన్సిలర్ కరుటూరి రమాదేవి మాట్లాడుతూ గడచిన సంవత్సరం కాలం నుండి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నియోజక వర్గ హెడ్ క్వార్టర్ చింతలపూడి కార్యాలయం ఏర్పాటు చేసుకుని ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గం వరకు ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో ప్రజల సమస్యలను మరియూ కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారు అటువంటి శాసన సభ్యులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎవరో కొంతమంది షాడో సభ్యులు నడిపిస్తున్నారని శాసనసభ్యులు పై దురుద్దేశ పూర్వకంగా నిందలువేయడాన్ని ఖండిస్తూన్నామని ముందు మీ వెనుక ఎవరు షాడో గా వ్యవహరిస్తున్నారో మీరు ఆత్మ పరిశీలన చేసుకుని నిజాయతీ గావార్తలు రాయాలని తప్పుడు వార్తలు రాయొద్దని నాయకులు హితవు పలికారు సమస్యల పరిష్కారాన్ని చూపుతూ గ్రామాల అభివృద్ధికై పల్లె నిద్రలు చేస్తున్నారని అన్నారు చింతలపూడి శాసనసభ్యులు చేస్తున్న అభివృద్ధిని చూడలేక అసత్య ప్రసారాలు జరుగుతున్నాయని అన్నారుఈ కార్యక్రమం లో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మరియూ కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వరావు సాయిల సత్యనారాయణ అబ్బిన దత్తాత్రేయ మద్దిపాటి నాగేశ్వరావు గుమ్మడి ప్రసాద్ షేక్ యాకుబ్ తూటికుంట దుర్గారావు తూటికుంట రాము కంచర్ల గణేష్ షేక్ నజీర్ గుళ్ళపూడి రమేష్ మేడికొండ శ్రీను గెడా సుబ్రహ్మణ్యం పట్టణ టిడిపి అధికార ప్రతినిధి పాల్గొన్నారు

## శాకాంబరిగా దర్శనమిచ్చిన చింతలూరు నూకాలమ్మ



**ఆలమూరు జూలై 07 మనం న్యూస్.** ఆషాడ మాసం సందర్భంగా ఆలమూరు మండలం చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారు శాకాంబరీ దేవిగా దర్శనమిచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శాకాంబరి ఉత్సవాల్లో అమ్మవారి నామ నక్షత్రమైన అనురాధా నక్షత్రం ఉన్న సోమవారంనాడు అమ్మవారిని వంగ, బెండ, దొండ, కాకర, చిక్కుడు, గోరుచిక్కుడు, మునగ, సొర, బీర, గుమ్మడి బంగాళదుంప, కందదుంప, క్యాప్సికమ్, క్యాబేజీ, బీన్స్, క్యారెట్, అరటి వంటి వివిధ రకాల కాయగూరలు, ఆకుకూరలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని సైతం వివిధ కూరగాయలు, ఫల, పుష్పాలతో అలంకరించారు. శాకాంబరిగా నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారంతా భక్తి తన్మయత్వంతో పులకితులయ్యారు. ఒకప్పుడు దుర్గమాసురుడనే రాక్షసుడి కారణంగా లోకంలో కరువుకాటకాలు ప్రబలాయని, ఆ సమయంలో దేవతల ఆరాధనను మన్నించిన అమ్మవారు శతాక్షి దేవిగా అవతరించి జీవరాశులన్నింటి కి అవసరమైన ఆహారం, కూరగాయలు, పాడి పంటలు. జీవజలాలు ఆమె శరీరం నుంచి అందించి పెంచి పోషించిందని, జీవులకు అవసరమైన శాకాలను సృష్టించినందుకుగాను నాటి నుంచి అమ్మవారిని శాకంబరిగా అలంకరించి పూజించడం ఆనవాయితీ అని, ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న వారికి అన్న పానీయాలకు లోటు లేకుండా ఆశీర్వదిస్తారని పండితులు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి మాట్లాడుతూ చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయంలో శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా ఉచిత సామూహిక కుంకుమ పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందిస్తున్న వారిని అభినందించారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## ఆలమూరు ఎస్ఐ గా నరేష్ బాధ్యతలు

**శాంతి భద్రతలను కాపాడటానికి కృషి చేస్తానని హామీ.**



**ఆలమూరు జూలై 07 మనం న్యూస్.** ఆలమూరు మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా నరేష్ బాధ్యతలు చేపట్టారు. ఇదే స్టేషన్లో ఎస్సైగా చేసిన అశోక్ రోడ్డుప్రమాదంలో మరణించగా, ఆ స్థానంలో ఎస్ఐ నరేష్ సోమవారం ఉదయం 8:30 లక బాధ్యతలు చేపట్టారు. అనంతరం పై అధికారులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ వృత్తి పట్ల బాధ్యతలు మర్చిపోనని, అంకిత భావంతో పనిచేస్తానని తెలియజేశారు.

## ఏస్ ప్రోను ఆవిష్కరించిన టాటా మోటార్స్



**గాంధీనగర్ జూలై 7 మనం న్యూస్:** భారతదేశ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు అయిన టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికింది. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థ్యం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నతమైన విలువను అందిస్తుంది. కొత్త తరం వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడానికి రూపొందించబడిన టాటా ఏస్ ప్రో పెట్రోల్, రెండు రకాల ఇంధనం (సీఎన్జీ ప్లస్ పెట్రోల్), ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న టాటా మోటార్స్ 1250 వాణిజ్య వాహనాల అమ్మకాల టచ్ పాయింట్లలో లేదా టాటా మోటార్స్ ఆన్‌లైన్ అమ్మ కాల ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లీట్ వెర్స్‌లో కస్టమర్లు తమకు నచ్చిన ఏస్ ప్రో వేరియంట్‌ను బుక్ చేసుకోవచ్చని టాటా మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ తెలిపారు.

## వరదలపై మండల స్థాయి సమీక్ష సమావేశం



**ఆత్రేయపురం జూలై 07 మనం న్యూస్ :** ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం మండల స్థాయి అధికారులతో "వరదలపై సమీక్ష సమావేశం నిర్వహిం చబడింది. ఈ సమావేశం ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, తహశిల్దార్, టి.ఆర్.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ వర్షాకాలంలో మండలంలో ఏ విధమైన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పటికీ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, నీటి మట్టం పెరిగే ప్రాంతాలను గుర్తించి అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అత్యవసర సహాయ కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, పౌర సరఫరా, వైద్య ఆరోగ్య శాఖలు తాత్కాలిక పునరావాస కేంద్రాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నదులు, వాగులు, చెరువుల పరిస్థితిపై గ్రామ స్థాయిలో నిత్య సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విపత్తు సమయంలో అవసరమైన యంత్రాలు, వాహనాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధే ఎన్డీఏ ధ్యేయం

**- ములకలపల్లి లో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు కొడాలి వినోద్**





**ముదినేపల్లి , జూలై 7 మనం న్యూస్ :** సంక్షేమాభివృద్ధే ఎన్డీఏ ధ్యేయమని కైకలూరు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్డిఎ పాలన ఏడాది గడిచిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ముదినేపల్లి మండలం ములకలపల్లిలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామి సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో ప్రభుత్వం అమలు పరిచే తీరుతుం దన్నారు. రాష్ట్రం అభివృద్ధిలో నూతన శకాన్ని చూస్తామని అమలు పరుస్తున్న పథకాలు డోర్ టు డోర్ కు వెళ్లి చెప్పాలని బూత్ స్వీనర్లు , యూనిట్ ఇంచార్జ్ లు , క్లస్టర్ ఇంచార్జ్లు, కార్యకర్తలు , పార్టీ శ్రేణులు ఐక్యంగా ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొప్పన సుందరామయ్య గ్రామపార్టీ అధ్యక్షులు సుంకర రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ తంటిపూడి శాంత కుమార్ క్లస్టర్ ఇంచార్జ్ జంగం మధుసూదన్ రావు , తెలుగుదేశం ఉపాధ్యక్షులు కొసరాజు నాగేశ్వరరావు కార్యదర్శి నల్లపు శివ బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్కవరం పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన కొండలరావు



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 7 మనం న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం మేజర్ పంచాయతీ సెక్రటరీగా వై కొండలరావు బాధ్యతలు స్వీకరించారు పోలవరం నుండి సాధారణ బదిలీపై లక్కవరం వచ్చారు ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ లక్కవరం గ్రామంలో ప్రజలకు సచివాలయంలో తన పరిధిలో ఏ అవసరం ఉన్నసంప్రదించాలని కోరారు

మనం

మంగళవారం 08 - 07 - 2025

# ఎమ్మార్పీఎస్ నేతల త్యాగ ఫలమే ఎస్సీ వర్గీకరణ

**గాంధీనగర్ జులై 7 మనం న్యూస్:** ఎస్సీ వర్గీకరణ ఎమ్మార్పీఎస్ నేతల త్యాగ ఫలమేనని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ అన్నారు. సోమవారం గాంధీనగర్ ఎమ్మార్పీఎస్ కార్యాలయం లో 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దండోరా జెండాని రాష్ట్ర కో కన్వీనర్ మానికొండ శ్రీధర్ మాదిగ అధ్యక్షతన తెలుగుదేశం సీనియర్ నాయకులు దళిత రత్న రాష్ట్ర ఎస్సీ సెల్ పరిస పోగు రాజేష్ మాదిగ జండా వందనం చేశారు. అర్బన్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టారు ఏది ఏమైనా జాతి కోసం వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నాయకుల త్యాగ ఫలితాలని కొనియాడారు. తదనంతరం మానికొండ శ్రీధర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రాలు తెలుగు రాష్ట్రాలు అయినా తెలంగాణ ఆంధ్ర



రాష్ట్రాలని తెలంగాణ రాష్ట్రం చట్టం చేస్తే ఆంధ్రప్రదేశ్ ఆర్డెన్సి తెచ్చి మాదిగ మాదిగ ఒప్పుకోలాలకు ఈ ఎకనామిక్ ఇయర్ పాడవకుండా ఉద్యోగాలలో గాని విద్యా అర్హతల్లో గాని తమ వాటా తమకు దక్కిందని, ఇక్కడ చంద్రబాబుకి అక్కడ రేవంత్ రెడ్డికి జాతి తరపున కృతజ్ఞతా భావం కలిగి ఉంటామని, రాజకీయాలలో కూడా మా వాటా మాకు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని, అందుకే పుట్టిన గడ్డ మీదే మాదిగ సభను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా మరో ముఖ్య రాష్ట్ర నాయకులు పరస రామయ్య మాదిగ మాట్లాడుతూ 31 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం త్యాగాలు ఆత్మ బలిదానాలు ప్రముఖ న్యాయస్థానం గుర్తించి అందుకే ఈరోజు ఆత్మబలిదానం చేసుకున్న కుటుంబాలను పిలిచి సభలో ఘనంగా సన్మానిస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా న్యాయ పోరాటం ద్వారా బడుగు వర్గాల పక్షాన నిలబడుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో విజయవాడ అర్బన్ ముఖ్య నాయకులు మాతంగి సంజయ్ నోవా మాదిగ, ఆదామదిగా బాండ్ మాదిగ, నరేష్ మాదిగ, పోగు ప్రసాద్ మాదిగ, మహిళా నాయకులు లక్ష్మీ మాదిగ, రామా రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చెయ్యాలి

**విఆర్ఎలకు టైంస్కేల్ జీతాలు చెల్లించాలి.**

**డిఎని జీతంలో కలపాలి.**

**ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి.**

**ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలి...**

కుక్కునూరు, జూలై 7 ( మనం న్యూస్): కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసి, వి.ఆర్.ఏ లకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం నాడు వి.ఆర్.ఏ సమస్యలు పై జూలై 9న జరిగే సమ్మెలో పాల్గొంటాము అని తెలియజేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ రమేష్ బాబు గారికి నోటీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ మన దేశంలో స్వాతంత్ర్యం రాక పూర్వమే బ్రిటీష్ కాలం నుండి ప్రాణ త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్మెన్ కాంపెన్సేషన్ యాక్ట్ -1923, వేతనాల చెల్లింపు చట్టం-1935 తో సహా కనీస వేతనాలు చట్టం. 1948, బోనస్, గ్రాట్యూటీ, పిఎఫ్, ఇఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ గా మార్చివేసింది. ఈ లేబర్కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తాయి. సంఘం పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయి. ఉద్యోగవిధానంలో 'ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చివేస్తాయి. వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారు. ఇంతటి ప్రమాధకరమైన లేబర్కోడ్స్ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్చేస్తూ కేంద్ర, కార్మిక సంఘాలు 2025 జూలై 9 వ తేది దేశవ్యాపిత సమ్మెకు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో గత వైసిపి పాలనలో విఆర్ఎ లకు జీతాలు పెంచకపోగా డిఎని ఎత్తి వేసి, ఒక్కో విఆర్ఎ జీతాలలో 12 నుండి 14 వేల రూపాయలు కోతవిధించారు. విఆర్ఎ ల పోరాట ఫలితంగా రూ.500/-లు డిఎ ని ఇచ్చినప్పటికి జీతంలో కలవలేదు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టైంస్కేల్ జీతాలు, ప్రమోషన్స్, డిఎని జీతంలో కలపడం, నామినీలను విఆర్ఎలుగా గుర్తించడం, విఆర్, అటెండర్, వాచ్మెన్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ ఖాళీ పోస్టుల భర్తీలో అర్హులైన విఆర్ఎ లకు ప్రమోషన్స్ ఇస్తారని గత 11 నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోగా నిబంధనలకు విరుద్ధంగా విఆర్ఎ లపై నైట్ డ్యూటీలు, ఇసుక ర్యాంపులు, రైస్ మిల్లుల వద్ద బలవంతంగా డ్యూటీలు చేయిస్తున్నారు. వీటికి తోడు రీ సర్వేల డ్యూటీలు వంటి అదనపు పనిభారం మోపినప్పటికీ టిఎలు, డిఎలు చెల్లించడంలేదు. కేవలం రూ.10,500/-లతో బ్రతకలేక ఇబ్బందులు పడుతున్నారు. లేబర్కోడ్స్ రద్దుతో పాటు విఆర్ఎల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం జూలై 9 దేశవ్యాపిత సమ్మె లో పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పిటికై స్పందించి లేబర్



కోడ్స్ రద్దు చెయ్యాలి. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలి. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చెయ్యాలి. విఆర్ఎలకు టైంస్కేల్ జీతాలు చెల్లించాలి. డిఎని జీతంలో కలపాలి. నైట్ డ్యూటీలు, అక్రమ డ్యూటీలు రద్దు చేయాలి. రీ సర్వేలకు టిఎ, డిఎలు చెల్లించాలి.విఆర్, అటెండర్, రికార్డు అసిస్టెంట్, డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్ ఖాళీ పోస్టుల భర్తీలో అర్హులైన విఆర్ఎలను నియమించాలి. నామినీలను విఆర్ఎలుగా గుర్తించాలి. ప్రమాదంలో మరణించిన విఆర్ఎ కుటుంబానికి 10 లక్షల రూ.లు ఎక్స్రేషియో చెల్లించాలి. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఏ యూనియన్ అధ్యక్షులు,కార్యదర్శి పోచారపు వెంకన్నబాబు,కురాకుల మోహన్ రావు, వి.ఆర్.ఏ లు, ఇరకం,సుజాత,వర్క శివ, శేఖర్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలలో కారణజన్ముడు మందకృష్ణ మాదిగ

**-జిల్లా ఇన్చార్జ్ బయ్యావరపు**

**తాళ్లపూడి, 7 జూలై (మనం న్యూస్) :** తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామం లో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం సెంటర్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎం.ఆర్.పి.ఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవసంధర్భంగా మందకృష్ణ న్న 60వ పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ మరియు విశిష్ట అతిధి గ్రామ ప్రథమ పౌరురాలు రాపాక రాజేశ్వరి విచ్చేసారు. ఎమ్మార్పీఎస్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మార్పీఎస్ దండోరా జెండాను ఆవిష్కరించడం జరిగింది. జిల్లా ఇన్చార్జి బయ్యావరపు రాజే శ్వరరావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం గురించి కృష్ణ మాదిగ పోరాట పటిమను వివరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994 జూలై 7 ప్రకాశం జిల్లా ఈదిమూడి గ్రామంలో



స్థాపించడం జరిగిందని 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమంలో కేవలం ఎస్సీ వర్గీకరణ కోసం మాత్రమే కాకుండా ఈ సమాజంలో అనేక సామాజిక అసమానతలు గురించి పోరాటం చేశారని ఈ సంవత్సరం 2025 మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలవడం, ఈ ఉద్యమంలో మాదిగలకు మాత్రమే కాకుండా సమాజంలో ఉన్న తాడిత పీడిత అణగారిన వెనకబడిన వర్గాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి ప్రజా వ్యవహారాల విభాగంలో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ గౌరవ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా కృష్ణ మాదిగ తీసుకోవడం జరిగిందని ఇది కేవలం కృష్ణమాదిగ కాకుండా యావత్ మాదిగ జాతికి దక్కిన అరుదైన గౌరవం అని భవిష్యత్తు ఉద్యమ ప్రయాణంలో ఈ 30 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండదండల అందించిన ఈ సమాజం కోసం మేలు చేయాలన్న తపనతో వందలాది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సామాజిక ఆర్థిక మరియు లింగ వివక్షత పలు అంశాలపై పోరాటం చేయబోతున్నట్లు తెలిపారు కృష్ణన్న ఫోటోతో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసారు. ఇంచార్జ్ రాజేశ్వర్రావు, అమరుల కుటుంబం తరుపున సిర్రా రాజేంద్రను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జ్ డానియల్ మాదిగ మండల అధ్యక్షులు బాబీ మాదిగ, ములపర్తి వీర్రాజు, గెడ్డం జగజ్జీవన్, గోపి మాదిగ జాతి పెద్దలు రాగోలపల్లి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది పిల్లలు రేషన్ కార్డులకు అనర్హులా?



**తాళ్లపూడి, 7 జూలై (మనం న్యూస్) :** ఐ.సి.డి.ఎస్ శాఖ పరిధి లోకి వచ్చే అంగన్వాడీ కార్యకర్తల కుటుంబం సభ్యులు అనగా వారి పెళ్ళైన కొడుకులకు రేషన్ కార్డు లు మంజూరు కాని పరిస్థితి తి పై తాళ్లపూడి మండల తహశీల్దార్ కు ఈ ఓ వినతి పత్రాన్ని అందచేసినట్లు తాళ్లపూడి మండల మలకపల్లి సెక్టార్ నాయకురాలు అద్వెర్యం లో పలు గ్రామాల అన్వన్వాడీలు మాట్లాడుతూ, తమ కుటుంబాల్లో పిల్లలు చదువులు కోసం కానీ పింఛన్ల కోసం కానీ సంక్షేమ పధాకలు కోసం కానీ నిత్యవసరం గా ఉన్న రేషన్ కార్డులకు ధరఖాస్తు చేసుకోగా తల్లి తండ్రులమైన మేము ప్రభుత్వ ఉద్యోగులు గా ఉన్నామనిలిఅంగన్వాడీ సిబ్బంది పిల్లలు రేషన్ కార్డులకు అనర్హులా! ఐ.సి.డి.ఎస్ శాఖ పరిధి లోకి వచ్చే అంగన్వాడీ కార్యకర్తల కుటుంబం సభ్యులు అనగా వారి పెళ్ళైన కొడుకులకు రేషన్ కార్డు లు మంజూరు కాని పరిస్థితి తి పై తాళ్లపూడి మండల తహశీల్దార్ లక్ష్మీ లావణ్య కు ఓ వినతి పత్రాన్ని అందచేసినట్లు తాళ్లపూడి మండల మలకపల్లి సెక్టార్ నాయకురాలు జ్యోతి తెలిపారు. ఆమె అద్వర్యం లో పలు అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు. తాము ఐ.సి.డి.ఎస్ లో పనిచేస్తున్నాం తప్ప, తమని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించలేదని, రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు విషయాల అమలులో తమను ప్రభుత్వ ఉద్యోగి గా గుర్తించి వర్తింప చేయటం లేదన్నారు. ఈ మేరకు తమ ఇళ్లల్లో పెళ్లి అయిన పిల్లలకు సెపరేట్ కార్డు లు మంజూరు చేయలని కొరుతు వినతి పత్రాలని అంది చేశారు.

## ఎన్ ఎ సి ఎల్ ఇండస్ట్రీస్ లో మాక్ డ్రిల్






**రావులపాలెం జూలై 07 మనం న్యూస్.** పరిశ్రమలో అనూహ్య రీతిలో జరిగే ప్రమాదాలు అరికట్టేందుకు మాక్ డ్రిల్ కార్మికులకు ఎంతగానో దోహదపడుతుందని ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె రాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధి ఈతకోట ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ యూనిట్ 2 లో ప్లాంట్ హెడ్ పార్వతీ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె రాంబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ కార్మికునికి అవగాహన కలిగి ఉండడం వలన అనూహ్య రీతిలో ఉత్పన్నమయ్యే పలు ప్రమాదాలు అరికట్టడమే కాకుండా ఎటువంటి హానిజరుగకుండా ఉండేందుకు మాక్ డ్రిల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.మాక్ డ్రిల్ లో ఉపయోగించిన ఫైర్ ఎక్విప్ మెంట్, మాక్ డ్రిల్ చేసిన విధానాన్ని ప్రసంశించి విలువైన సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంప్లాయిస్, కాంట్రాక్టు క్యాజువల్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**కుక్కునూరు,జులై 07 ( మనం న్యూస్ ) :** మండలంలో గల పెద్ద రావి గూడెం గ్రామ పంచాయతీలో మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి గ్రామస్తులుకు మిఠాయిలు పంచి పెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా గాడిద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మందా కృష్ణ ఎమ్ ఆర్ పి ఎస్ స్థాపించి రిజర్వేషన్ వర్గీకరణ కోసం పోరాడి దేశంలోనే ఉద్యమ నాయకుడు గా పేరు పొంది అందుకు అనుగుణంగా కేంద్రం ప్రభుత్వం కూడా గుర్తించి పద్మశ్రీ తో సత్కారించి రాష్టపతి మూర్మ చేతుల మీదుగా పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు అని,అయిన సేవలు రేపటి తరం కూడా మర్చిపోదు అని వర్గీకరణ కోసం అలుపెరుగనిపోరాటం చేసి ఎనలేని సేవలు అందిచారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో బొక్కా బాబూరావు, బొక్క సుధాకర్, బొక్క, బొక్క మనోహర్, రాయల రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాగోలపల్లి సొసైటీలో అవకతవకలపై విచారణ



**తాళ్లపూడి, 7జూలై (మనం న్యూస్) :** తాళ్లపూడి మండలం రాగోలపల్లి విశాల సహకార పరపతి సంఘ సభ్యులు, సొసైటీ పరిధి లోని పలువురు రైతులు సొసైట్టీ లో తమ కు ఎటువంటి బకాయిలు లేకున్నప్పటికి తమ పేర ఓవర్ డ్యూ ఉన్నట్లు గాను, తీసుకున్న రుణం కంటే అదనం గా అప్పున్నట్లు సొసైటీ సెక్రటరీ చూపుతున్నారని ఖండవల్లి మాణిక్యం, ఈరోతు లక్ష్మీ, కాకర్ల మంగాయమ్మ, గద్దె లక్ష్మీ తదితర కొంతమంది సొసైటీ ఖాతా దారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కొవ్వూరు ఆర్డీఓకు, కొంత మంది జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అంధ చేశారు. సొసైటీ లో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని కోరారు. కాగా రాగోలపల్లి సొసైటీ కార్యదర్శి భాస్కర రావు మాట్లాడుతూ ఇటీవల రికార్డులు అన్ని కంప్యూటరీ కరణ జరిగాయని, రైతులు బకాయిల గురించి పడనవసరం లేదని రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు.

# ఆక్వా రైతులను దళారులు తూకంలో దోపిడీ చేస్తున్నారు

**అప్రమత్తంగా ఉండాలి**

**జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం కార్యదర్శి వెంకట నరసయ్య**





**పాలకొల్లు, జూలై 7,మనం ప్రతి నిధి :** ఆరుగాలం శ్రమించి సాగు చేసుకునే ఆక్వారైతులు దళారులు, గ్రేడర్స్, ట్రేడర్స్ వలలో చిక్కుకుని దోపిడికి గురవుతున్నారని,ఈ తరుణంలో ఆక్వా రైతులంతా అప్రమత్తంగా ఉండాలని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం కార్యదర్శి బోనం వెంకట నరసయ్య, ఉపాధ్యక్షుడు పెన్మెచ్చ సత్యనారాయణ రాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని జై భారత్ క్షీ రారామ ఆక్వా రైతు సంఘ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. తూ కం మిషన్ కిలోలను లీటర్లకు మార్చి ఎల్ పెట్టడం వల్ల కిలోకి 80 గ్రాములు సరుకును రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఆక్వా రైతులంతా తూకపు కాటాను సరిచూసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా దలార్లు తూకం వేసేటప్పుడు అక్రమంగా వ్యవహరిస్తే వెంటనే సంఘానికి ఫిర్యాదు చేయాలని కోరారు.ఎలమంచిలి మండలానికి చెందిన చామకూరి దినకరన్ అనే రైతు మాట్లాడుతూ దళారుల వల్ల తాను నష్టపోయానని, ఈ విషయాన్ని సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు దృష్టికి తీసుకెళ్లగా వచ్చి కాటను పరిశీలించారని తెలిపారు. ఈ విషయంలో తప్పుడు తూకం వేసిన వారిపై పోలీస్ కేసును కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కనపర్తి నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ శీను బాబుఆధ్వర్యంలోదాడులు

**600 లీటర్లు కులుసిన బెల్లం చేసిన**

**600 లీటర్లు కులుసిన బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు**

**సారా తాగితే వచ్చే ప్రమాదాలను గురించి అవేర్నెస్ మీటింగ్**





జంగారెడ్డిగూడెంరూరల్ జులై 7 (మం న్యూస్) : సోమవారం తేదీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ మరియు అసిస్టెంట్ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఏలూరు వారి సంయుక్త ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ ఏలూరు వారి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల కుకునూరు మండలంలో నగరం గ్రామ శివర్లో వున్న రిజర్వ్ ఫారెస్ట్ లో సారాయి తయారీ కి సిద్ధముగా వున్న 600 లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసినమని ఈ బెల్లపు ఊటలకు సంబంధించిన వ్యక్తుల గురించి దర్యాప్తు చేస్తున్నామని జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు తెలియజేశారు ఈ దాడుల్లో ఏలూరు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బంది మరియు ఎక్సైజ్ సూపరండెంట్ టాస్క్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది మరియు కుక్కునూరు లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి ఎస్ఐవారి సిబ్బంది మరియు జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మారేడుబాక మరియు శ్రీధర వేలేరు గ్రామాలలో ఉన్న గ్రామస్తులకు సారా వల్ల సారా తాగితే వచ్చే దుష్పలితాల గురించి అవేర్నెస్ మీటింగ్ పెట్టి గ్రామస్తులకు వివరించి చెప్పడం జరిగిందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శ్రీను బాబు గారు తెలియజేసినారు

## ఛాంబర్స్ కళాశాలలో ఈ ఏడాది నుండే బీసీఏ కోర్సులు

**కళాశాల అధ్యక్షుడు నరసింహారావు వెల్లడి**




**పాలకొల్లు, జూలై 7,మనం ప్రతి నిధి :** పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఈ ఏడాది నుంచి నూతనంగా బీసీఏ కోర్సులు ప్రారంభించినట్లు ఆ కళాశాల కమిటీ అధ్యక్షుడు కారుమూరు నరసింహారావు వెల్లడించారు. కమిటీ సమావేశం సోమవారం సాంబర్స్ కళాశాల కార్యాలయ భవనంలో నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు మొత్తం 60 సీట్లు ఉంటాయని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం కల్పిస్తే తగ్గిస్తామని లేదంటే పూర్తిస్థాయిలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కొత్తగా విద్యార్థుల కోసం మూడు బస్సులను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఛాంబర్స్ కళాశాల కమిటీ ప్రతినిధులు తటవర్తి కృష్ణమూర్తి, రేపాక ప్రవీణ్ భాను,మామిడి బాబు, కటారి నాగేంద్ర కుమార్, అడబాల వెంకటరమణ,సీతారామరాజు, దేవరపు లక్ష్మీనారాయణ, తదితరు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామ లింగేశ్వరా స్వామి వారి దేవస్థానం నందు 7 వారములు ప్రధాక్షణాలు చేసిన భక్తులు

**పాలకొల్లు, జూలై 7,మనం ప్రతి నిధి :** శ్రీ క్షీరా రామ లింగేశ్వరా స్వామి వారి దేవస్థానం నందు సోమవారం సప్త ప్రధాక్షణాలు అనగా 7 వారములు ప్రధాక్షణాలు చేసిన భక్తులు 3500 మంది పై బడిఉన్నారు. అధిక సంఖ్యలో శ్రీ స్వామి వారిని ద్ధారిసించుకొన్నారు. పంచాహారతులు సేవ కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చెర్ల శ్రీనివాసరావు భక్తులు క్యూ లైన్స్,, పరివే క్షనా చేసినారు. ఆలయ ప్రధాన ఆర్చకులు కిష్టప్ప, వైదిక కమిటీ అధ్యక్షులు అనిల్ , సూపరింటెండెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మూలలంకలో కాలువ పూడిక తీత పనులు..

**పాదం ప్రసాద్,, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు..**






పోలవరం, జూలై 7 (మనం న్యూస్ ): పోలవరం మండలంలో స్థానిక మూలలంకలో కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లో కాలువ పూడిక,గట్టు డంపింగ్ పనులు చేపడుతున్నట్లు కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టులో తీసిన మట్టిని మూలంకలో డంపింగ్ చేయడం వల్ల కాలవపూడికుపోయి నీరు నిలిచిపోయిందని, వర్షపు నీరు, కాలవ నుండి, చెరువుల నుండి వచ్చే నీరు కడెమ్మ అవుట్ ఫాల్స్ స్లూయిస్ లోకి వెళ్లక నీరు నిలిచిపోవడంతో పంటచేలు మునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పాదం ప్రసాద్ తెలిపారు. మూలంక రైతులు పడుతున్న ఇబ్బందులను రైతులతో కలిసి ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ కి తెలియజేయగా ఆయన ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్ట్ మెగా కంపెనీ సహాయ సహకారాలతో కాలువ పూడిక తీత పనులు, గట్టు డంపింగ్ పనులను చేపట్టిన్నట్లు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ తెలిపారు.

## మారుమూల గ్రామాల్లో ప్రతి నెల ఉచిత వైద్య శిభిరం

**కేతవరం లో హెూమోయో అల్లో పతి మెడికల్ క్యాంప్**



**జంగారెడ్డిగూడెంరూరల్ జులై 7(మనం న్యూస్) :** తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులు నుంచి అన్ని వయస్సుల వారు బయట పడొచ్చునని హెూమియో అల్లోపతి రెండు వైద్య విధానాలు అందుకు దోహద పడతాయని స్థానిక గోదావరి క్లినిక్ అధినేత ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ షేక్ రహమతుల్లా పేర్కొన్నారు జంగారెడ్డిగూడెం మండలం లోని కేతవరం లో రాజమండ్రి కి చెందిన డాక్టర్ కె వేణు గోపాల్( ఎంబిబీఎస్) తో కలిసి మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు గోదావరి హెూమియో క్యూర్ ఆధ్వర్యంలో హెూమియో అల్లోపతీ వైద్య శిబిరం నిర్వహించగా సుమారు వందమంది గ్రామస్తులు హాజరు కాగా వారికి వైద్య సేవలుఅందించారు. అలాగే ప్రతినెల ఇదే విధంగా తక్షణం వైద్య సహాయం అందని గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించడం ద్వారా హెూమియో అల్లో పతి వైద్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా హెూమోయో క్యూర్ అధినేత డా. రహమతుల్లా తెలిపారు ఈ కార్యక్రమం లో ల్యాబ్ టెక్నీషియన్ కోట. సునీల్, మద్ది ఆంజనేయులు శ్యామ్ కుమార్ కనుమూరి తేజ పండు మోహన్ పాముల పాల్గొన్నారు.

# ఘనంగా కళా వెంకట్రావు 125 వ జయంతి వేడుకలు


## ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి





**రావులపాలెం జూలై 07 మనం న్యూస్** : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు 125వ జయంతి వేడుకలను కుటుంబ సభ్యులు రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రావులపాలెం జాతీయ రహదారి సమీపంలో గల కళా వెంకట్రావు కాంస్య విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి గజమాలతో అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి స్వర్గీయ కళా వెంకట్రావు జయంతి వేడుకల్లో వారి కుటుంబ సభ్యులు మనవళ్ళు, మునిమనవళ్ళు కూడా పాల్గొనడం చాలా అభినందనీయమన్నారు. వారి మునిమనవడు కళా వెంకట్రావును దుస్సాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ కళా వెంకట్రావు కోనసీమ, రావులపాలెం ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని నేడు కోనసీమ ముఖద్వారంగా ఖ్యాతిగాంచిన రావులపాలెం మీదుగా జాతీయ రహదారి వెళ్లడానికి అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి ఎనలేని కృషి చేశారని ఆయన ముందుచూపు వల్లే కోనసీమ ప్రాంతం ఇంత అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. నాడు రావులపాలెం సెంటర్లో జాతీయ రహదారిపై స్వర్గీయ కళా వెంకట్రావు విగ్రహం ఏర్పాటు చేయడానికి తన తండ్రి మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమ సుందర్ రెడ్డి ఢిల్లీ వెళ్లి అనుమతులు సాధించి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కళా వెంకట్రావు ముని మనవడు కళా వెంకట్రావు మాట్లాడుతూ తమ తాత కోనసీమ ప్రాంత అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు గడించడం తనకు కుటుంబ సభ్యులకు ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, సీనియర్ లాయర్ వేణు, సఖినేటివాకుల రాజు, వెలగల సత్తిరెడ్డి, కొట్టు సత్యనారాయణ, బొక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# దళిత జాతుల ఆరాధ్యదైవం మందకృష్ణ మాదిగ



**కొయ్యలగూడెం జూలై 07(మనం ప్రతినిధి):** దళిత జాతుల ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ నాయకుడు ముప్పిడి చినబాబు పేర్కొన్నారు.స్థానిక ఎస్సీ కాలనీలో బాబు జగజ్జివన్ రామ్,అంబేద్కర్ విగ్రహల వద్ద బాబు జగజీవన్ రామ్ యూత్ అధ్యక్షులు బొబ్బర చిట్టిబాబు ఆధ్వర్యంలో, ఎమ్మార్పీఎస్ నాయకులు చెప్పుల మధుబాబు అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక దినోత్సవం,మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా జగజీవన్ రామ్,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముప్పిడి చిన్న బాబు మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలం నుండి మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ కోసం అలుపెరుగని శాంతియుత పోరాటం కొనసాగించారని, ఒక్క మాదిగ కులానికే కాకుండా ఎస్సీ కులంలో ఉన్న 59 ఉపకులాల వారికి కూడా రిజర్వేషన్ ఫలాలు అందే విధంగా రిజర్వేషన్ కోసం పోరాటం చేసి సాధించడం జరిగిందని, పేద ప్రజల కోసం సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాత కాకుల రత్నరాజు, కింతటి మహేష్, రామవరపు చినబాబు, పులపాకుల దుర్గారావు, పులపల్లి రవికుమార్, ఏలేటి భాస్కరరావు, పాటిబండ్ల వెంకట్రావు, బొబ్బర చిట్టిబాబు, అయినపర్తి సుబ్బారావు, మహేష్ పాల్గొన్నారు.

# బహుజనుల ఆత్మగౌరవం మందకృష్ణ మాదిగ



**తాళ్లపూడి, 7 జూలై (మనం న్యూస్) :** మండలంలోని పెద్దేవం గ్రామంలో ఘనంగా పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుక మరియూ ఎమ్మార్పీఎస్ 31వ. ఆవిర్భావ దినోత్సవం సిర్రా గోపి మాదిగ అధ్యక్షతన జరిగినది. సిర్రా గోపి మాట్లాడుతూ బహుజన ఉద్యమసూర్యుడు, వృద్ధులు. వితంతువుల పెన్షన్స్ పెంపుకు కారకుడు, ఉద్యోగాలలో రిజర్వేషన్లు సాధకుడు,అన్ని అణగారిన కులాల ఆత్మబంధువు, ఆరోగ్య శ్రీ స్ఫూర్తి ప్రదాత, పారిశుద్ధ్య కార్మికుల పూలే, అంబేద్కర్,జగ్జీవన్ రామ్ నిజమైన వారసుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, సిర్రా.గంగారావు, గెడ్డం విజయభాస్కర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి.ముప్పిడి దానియేలు, గ్రామ యువత, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపాలపురం లో మూడు టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం కేసు నమోదు

## విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో పట్టుబడ్డ వాహనం.



**రావులపాలెం జూలై 07 మనం న్యూస్.** గోపాలపురం వద్ద విజిలెన్స్ శాఖ అధికారులు భారీగా అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం నాడు గోపాలపురం హైవేపై నిఘా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో విజిలెన్స్ అధికారులకు అందిన సమాచారం మేరకు నరసాపురం నుంచి రావులపాలెం వైపు వస్తున్న ఎపి39విఆఫ్ 3434 నంబరు ఉన్న మినీ వ్యాన్ ను అడ్డగించి తనిఖీ చేయగా, దానిలో పి.డి.ఎస్.(రేషన్) బియ్యం ఉన్న 60 బస్తాలు, మొత్తం 3 టన్నుల బియ్యం ఉండటం గుర్తించారు.ఈ బియ్యాన్ని సరైన ఆధారాల్లేకుండా అక్రమంగా తరలిస్తున్న కారణంగా అధికారులు వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌తో పాటు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి రావులపాలెం పోలీస్ స్టేషన్ కి అప్పగించారు. తనిఖీల్లో విజిలెన్స్ సీఐ మధుబాబు, డిసిటీఓ నవీన్ కుమార్, రావులపాలెం ఎం.ఎస్.ఓ పి. వెంకటేశ్వరరావు, వి.ఆర్.ఓ వి. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ రవాణా పై ఎటువంటి రాజీ ఉండదని, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఈ సీజన్‌లో అధికంగా లభించే ఈ కాయలను.. ఎక్కడ కనిపించినా విడిచిపెట్టకుండా తెచ్చి తినండి.. ఎందుకంటే..?



మీద చిన్నపాటి బుడిపెలతో చూసేందుకు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అవేనండీ.. బోడకాకర కాయలు. కొన్ని ప్రాంతాల్లో వీటిని అడవి కాకర అని, కొందరు ఆగాకర కాయలు అని కూడా పిలుస్తారు. ఇవి కేవలం వర్షాకాలం సీజన్‌లోనే వస్తాయి. అయితే ఈ సీజన్‌లో వచ్చే ఈ కాయలను చాలా మంది ఇష్టంగా తింటారు. వీటితో వేపుడు, పులుసు, టమాటా కూర చేసుకుని తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి. అయితే బోడ కాకరకాయలు మనకు ఎన్నో పోషకాలతోపాటు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. కనుక ఈ సీజన్‌లో లభించే ఈ కాయలను విడిచిపెట్టకుండా తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. బోడ కాకరకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు.

రోగ నిరోధక శక్తికి..

100 గ్రాముల బోడ కాకరకాయలను తినడం వల్ల సుమారుగా 30 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. ఈ కాయల్లో 80 శాతం నీరు ఉంటుంది. ప్రోటీన్లు 3 గ్రాములు, ఫైబర్ 3 గ్రాములు, విటమిన్లు సి, ఎ, బి1, బి2, బి3, బి9, పొటాషియం, ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్, జింక్, మాంగనీస్ వంటి పోషకాలు ఈ కాయల్లో అధికంగా ఉంటాయి. ఫైటో న్యూట్రియెంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు సైతం వీటిల్లో అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. బోడకాకర కాయలలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక ఈ కాయలను తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థ కణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

అల్సర్లు, పైల్స్ ఉంటే..

బోడకాకర కాయలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాయలను తింటే సులభంగా జీర్ణం అవడమే కాదు, వీటిల్లో ఉండే లాక్సేటివ్ గుణాల కారణంగా ఈ కాయలు మలబద్దకాన్ని తగ్గిస్తాయి. సుఖ విరేచనం అయ్యేలా చేస్తాయి. ఈ కాయలన తినడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ అల్సర్లు, పైల్స్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. బోడకాకర కాయల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవు. పైగా ఈ కాయల్లో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక సాధారణ కాకరకాయ మాదిరిగానే ఈ కాయలు కూడా షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. చేదు ఉండవు కనుక ఇష్టంగా తినవచ్చు. షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు.

గుండె ఆరోగ్యానికి..

బోడకాకర కాయలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న కారణంగా శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ కాయలు ఎంతో మేలు చేస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ఈ కాయలను తింటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. వీటిలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా ఈ కాయల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ కాయల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇలా ఈ సీజన్‌లో లభించే బోడకాకర కాయలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# కాలేయ సమస్యలతో బాధపడుతున్నారా..? పొరపాటున కూడా ఈ 5 ఆహార పదార్థాలను తినకండి..!



కాలేయం శరీరంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్ల కారణంగా కాలేయ సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయ వ్యాధులు ఉన్నవారు కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండటం అత్యవసరం. కాలేయం (లివర్) మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో, శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడంలో, శక్తిని నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

అయితే, ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం, మద్యపానం వంటి కారణాలతో కాలేయ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం అప్పటికే దెబ్బతిని ఉంటే, కొన్ని రకాల ఆహార పదార్థాలు దానిపై మరింత భారాన్ని మోపి, పరిస్థితిని మరింత దిగజార్చగలవు. అందుకే కాలేయ సమస్యలతో బాధపడేవారు కొన్ని ఆహారాలకు దూరంగా ఉండటం అత్యవసరం.

కాలేయ సమస్యలు ఉన్నవారు దూరంగా ఉండాల్సిన 5 ఆహార పదార్థాలు ఏమిటంటే..?

ఆల్కహాల్..

మద్యపానం కాలేయానికి అత్యంత ప్రమాదకరమైనది. కాలేయం ఆల్కహాల్‌ను విచ్ఛిన్నం చేసి శరీరం నుంచి తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. అయితే, అధిక మోతాదులో ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కాలేయ కణాలు దెబ్బతింటాయి, కొవ్వు పేరుకుపోతుంది (ఫ్యాటీ లివర్), కాలేయ వాపు (ఆల్కహాలిక్ హెపటైటిస్), చివరికి సిర్రోసిస్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. కాలేయ సమస్యలు ఉన్నవారు మద్యపానాన్ని పూర్తిగా మానేయాలి.

అధిక కొవ్వు పదార్థాలు ..

వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్స్, ప్రాసెస్ చేసిన ఆహారాలు, అధిక కొవ్వు ఉన్న మాంసాలు వంటివి కాలేయానికి చేటు చేస్తాయి. ఈ ఆహారాలు కాలేయంపై అధిక భారాన్ని మోపుతాయి. ఇవి కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి దారితీసి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (%చీూఖీణ%) కు కారణమవుతాయి. ఇది దీర్ఘకాలంలో కాలేయానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది.

పంచదార, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు..

కేకులు, కుకీలు, సోడాలు, స్వీట్లు, తెల్ల రొట్టె, పాస్తా వంటి శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, అధిక పంచదార కలిగిన ఆహారాలు కాలేయానికి హానికరం. కాలేయం అదనపు పంచదారను కొవ్వుగా మార్చి నిల్వ చేస్తుంది, ఇది ఫ్యాటీ లివర్‌కు దారితీస్తుంది. ఇన్సులిన్ నిరోధకతను పెంచి, కాలేయ పనితీరును దెబ్బతీస్తాయి.

ప్రాసెస్ చేసిన ఆహారాలు..

ప్యాక్ చేసిన స్నాక్స్, చిప్స్, రెడీమేడ్ మీల్స్, క్యాన్డ్ ఫుడ్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలలో అధికంగా సోడియం, అనారోగ్యకరమైన కొవ్వులు, కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్‌లు ఉంటాయి. ఇవన్నీ కాలేయంపై విషపూరిత ప్రభావాన్ని చూపుతాయి. వీటిని జీర్ణం చేయడానికి కాలేయం అదనంగా శ్రమించాల్సి వస్తుంది, ఇది ఇప్పటికే బలహీనపడిన కాలేయాన్ని మరింత దెబ్బతీస్తుంది.

ఉప్పు..

అధిక ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో నీరు నిలుపుదల (%ఫ్ఘవతీ తీవ్‌వత్‌అశీఅ%) పెరుగుతుంది, ఇది కాలేయ వ్యాధులు ఉన్నవారిలో మరింత తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. ఉప్పు ఎక్కువగా ఉండే పచ్చళ్లు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, బయటి ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. అధిక సోడియం రక్తపోటును పెంచి, కాలేయ పనితీరుపై పరోక్షంగా ప్రభావం చూపుతుంది.

కాలేయ సమస్యలతో బాధపడేవారు ఇలాంటి ఆహారాలకు దూరంగా ఉండి, వైద్యులు లేదా పోషకాహార నిపుణుల సలహా మేరకు సమతుల్య, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి. తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు కలిగిన ప్రోటీన్లు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# ఎరుపు రంగులో ఉండే ఆహారాలను రోజూ తినాల్సిందే.. ఎందుకంటే..?



ప్రకృతిలో మనకు అనేక రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. కొన్నింటిని మనం తయారు చేసుకుని తింటాం. కొన్ని సహజసిద్ధంగా లభిస్తాయి. పండ్లు, కూరగాయల వంటివి ఈ కోవకు చెందుతాయి. అయితే భిన్న రకాల రంగుల్లో ఉండే ఆహారాలను తరచూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. అలా తింటే పోషకాహార లోపం రాకుండా ఉంటుంది. అలాగే వ్యాధులు సైతం తగ్గిపోతాయి. ఈ క్రమంలోనే ఎరుపు రంగులో ఉన్న ఆహారాలకు చాలా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు. ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తింటే అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. టమాటాలు, యాపిల్స్, స్ట్రాబెర్రీలు, రాస్ప బెర్రీలు, చెర్రీలు, ఎరుపు రంగు క్యాప్సికం.. ఇలా ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తరచూ తినాలని వారు సూచిస్తున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

ఎరుపు రంగులో ఉండే ఆహారాల్లో లైకోప్ అనే యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. అలాగే ఆంథో సయనిన్స్, ఎల్లాజిక్ యాసిడ్, బీటాలెయిన్స్, క్వర్సెటిన్, హెస్పెరిడిన్, విటమిన్ ఎ, సి అధికంగా ఉంటాయి. ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తింటే ఈ పోషకాలు అన్నీ మనకు లభిస్తాయి. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఎరుపు రంగు ఆహారాల్లో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా మన శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వాపులు తగ్గుతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ ఆహారాల్లో అధికంగా ఉండే లైకోపీన్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉంటారు.

**క్యాన్సర్ల నుంచి రక్షణ..**

ఎరుపు రంగులో ఉండే ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు ఫైటో కెమికల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ల బారిన పడకుండా సురక్షితంగా ఉంటారు. ముఖ్యంగా ప్రోస్టేట్, బ్రెస్ట్, లంగ్స్ వంటి క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ ఆహారాల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులు, ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ ఆహారాల్లో ఉండే లైకోపీన్, బీటా కెరోటిన్‌లు కళ్లను సంరక్షిస్తాయి. కంటి చూపు మెరుగు పడేలా చేస్తాయి. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి సమస్యలు ఉన్నవారు ఎరుపు రంగులో ఉన్న ఆహారాలను తరచూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది.

**చర్మ ఆరోగ్యానికి..**

ఎరుపు రంగు ఆహారాల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ ఆహారాలను తింటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ ఆహారాల్లో ఉండే బీటాలెయిన్స్ వల్ల వీటిని తింటే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. శరీరం సహజసిద్ధంగా డిటాక్స్ అవుతుంది. అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ ఆహారాల్లో ఉండే విటమిన్ సి, లైకోపీన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఎరుపు రంగు ఆహారాల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. నీరసం, అలసట నుంచి బయట పడేలా చేస్తుంది. ఇలా ఎరుపు రంగులో ఉండే ఆహారాలను తరచూ తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.